# ఎప్‌సెట్-2025 దరఖాస్తు మార్చి 1కి వాయిదా

## నాన్‌లోకల్ క్యాటగిరీపై స్పష్టత లేకపోవడంతోనే..

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ఈనెల 25న సాయంత్రం నుంచి ప్రారంభం కావాల్సిన టీజీ ఎప్‌సెట్-2025 ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియకు ఆదిలోనే ఆటంకం ఏర్పడింది. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించేందుకు ఎప్‌సెట్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ, నాన్‌లోకల్ క్యాటగిరీలో ప్రవేశాలపై ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడంతో దరఖాస్తు ప్రక్రియను వాయిదా వేశారు. మార్చి 1వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించారు. మరోవైపు ఎప్‌సెట్ దరఖాస్తుకు సమర్పించాల్సిన పత్రాల్లో కీలకమైన ఇంటర్ హాల్ టికెట్లను ఇంటర్ బోర్డు ఇంకా జారీ చేయలేదు. దీంతో పలువురు అభ్యర్థులు తమ కళాశాలలు, మీ సేవాకేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చింది.

## ఇంజినీరింగ్ ఫీజుల సవరణపై విచారణ

### తొలిరోజు హాజరైన ఆరు కాలేజీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్ ట్యూషన్ ఫీజుల సవరణపై తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) విచారణ షురూ అయ్యింది. తొలిరోజు మాసాబ్ ట్యాంక్‌లోని టీఏఎఫ్ఆర్‌సీ కార్యాలయంలో విచారణ చేపట్టారు.19 కాలేజీల వారిని పిలవగా తొలిరోజు ఆరు కాలేజీలకు చెందిన వారే విచారణకు హాజరయ్యాయి. కొన్ని కాలేజీల వారు శివరాత్రి తర్వాత విచారణకు హాజరయ్యేందుకు అనుమతి కోరారు. ఐజా, అబ్దుల్ కలాం కాలేజీల్లో పాత ఫీజులే అమల్లో ఉండనున్నాయి.

## ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా

- మార్చి 1 నుంచి ప్రారంభం : కన్వీనర్ డీన్‌కుమార్

**నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్**

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025–26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వాయిదా పడింది. మంగళవారం సాయంత్రం 4.45 గంటల నుంచే ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కావాల్సిన విషయం తెలిసిందే.

ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఏప్రిల్ 29 నుంచి మే ఐదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్ రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఏప్రిల్ 29,30 తేదీల్లో ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు, మే రెండు నుంచి ఐదో తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరుగుతాయి. ఇతర వివరాల కోసం https://eapcet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

## వీసీని కలిసిన గ్లోబల్ అలుమ్ని ప్రతినిధి



వీసీ టీకేకే రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఫణిరాజకుమార్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూహెచ్ గ్లోబల్ అలుమ్ని అసోసియేషన్ అమెరికా టెక్సాస్ చాప్టర్ డైరెక్టర్ డాక్టర్ కె.ఫణిరాజకుమార్ మంగళవారం వర్సిటీ కొత్త వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డిని కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఇరువురి మధ్య పలు అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా గ్లోబల్ అలుమ్ని కార్యకలాపాలు, విద్యార్థులకు అందిస్తున్న సహకారం, మద్దతు గురించి తెలుసుకున్నారు. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ వంటి అత్యాధుని పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు వర్సిటీ విద్యార్థులకు అందించేలా ఆన్‌లైన్ తరగతులు, సదస్సుల నిర్వహణ అవకాశాలపై చర్చించారు. ఫణిరాజకుమార్ సొంతగా నిర్వహిస్తున్న హరిత ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను చెబుతూ, గతేడాది వర్సిటీలో లేబొరేటరీ ఏర్పాటుకు అందించిన నిధుల వితరణను వీసీకి వివరించారు. భవిష్యత్తులోనూ తనవంతు సహకారం వర్సిటీకి అందిస్తానని చెప్పారు. అనంతరం ఆయన రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావును కలిశారు. జేఎన్‌టీయూహెచ్ అలుమ్ని డైరెక్టర్ డాక్టర్ జె.సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ 1కి వాయిదా

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ మార్చి 1కి వాయిదా పడింది. [illegible]

### చివరి దాకా నాన్చుడేనా?

[illegible]

# TG EAPCET applications registration postponed

HANS NEWS SERVICE
HYDERABAD

JAWAHARLAL Nehru Technological University (JNTU) – Hyderabad, on Tuesday announced that online registration of applications for the Telangana Engineering, Agriculture and Pharmacy Common Entrance Test (TG EAPCET) 2025 has been postponed to March 1. According to officials, earlier, the registrations were to commence from February 25. The Jawaharlal Nehru Technological University (JNTU) – Hyderabad, which is holding the TG EAPCET 2025, on Tuesday deferred registrations as an order on determining the local and non-local status of the applicants is due from the government. The entrance test for admissions to agriculture and pharmacy programmes will be held on April 29 and 30, while the engineering entrance test is from May 2 to 5.

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL. JUDICIAL MAGISTRATE, R.R.DISTRICT AT. KUKATPALLY
O.S.No. 1477 of 2022(New)
O.S.No. 582 of 2020(Old)
Between
Canara Bank, Kothaguda Whitefield Branch R.R.Dist., ...Petitioner/Plaintiff
And
Sri K.Ramesh Respondent/Defendant

## Submission of EAPCET online applications from March 1

**The submission of online applications for Telangana Engineering, Agriculture & Pharmacy Common Entrance Test (EAPCET 2025) will be accepted from March 1, instead of the earlier proposed date February 25, JNTUH, the university conducting the test informed on Tuesday. The remaining examination schedule is unchanged. In a related development, the Board of Intermediate Education, released hall-tickets for the upcoming Intermediate Public Examinations scheduled to commence on March 5. Login for both first and second year students, around 9.5 lakh students, was made available Monday onwards.**

# JNTUH BBA students face infra woes

**RACHEL DAMMALA I DC**
HYDERABAD, FEB. 25

Bachelor of Business Administration (BBA) students at Jawaharlal Nehru Technological University, Hyderabad (JNTUH) are struggling with a lack of structured placement support, inadequate faculty and the absence of dedicated hostel facilities, raising concerns about their academic and career prospects.

Despite repeated appeals, key issues remain unresolved, affecting students' ability to secure jobs and receive quality education. One of the primary concerns is the absence of a dedicated placement officer and structured placement support. Students claim that without a proper placement office, it becomes difficult to coordinate recruitment activities and interact with potential employers.

"There is no structured placement assistance for our department. The lack of a placement office makes it challenging to connect with recruiters," said student leader Kashinath Reddy.

The shortage of regular faculty has also been a **pressing issue. Many students believe that the absence of permanent faculty members affects the quality of education and consistency in teaching. The reliance on temporary faculty members has led to gaps in learning, making it harder for students to build a strong academic foundation.**

***Accommodation is another major challenge.***